Estd. 1938

# ఆంధ్రప్రభ

Andhraprabha — Journalism first!

తెలంగాణ

స్మార్ట్ ఎడిషన్ — Evening 4 pm

36 — శనివారం 04-04-2026




STATE | PAGE 05

**ప్రేమకు ఓకే.. పెళ్లికి నో!**

**ఐదేండ్లపాటు కలిసితిరిగిన జంట**

చివరిలో పెళ్లికి నో చెప్పిన అబ్బాయి

ఇది మోసం కిందకు రాదన్న హైకోర్టు

వాగ్దానభంగమే తప్ప చీటింగ్ కాదని తీర్పు



NATION | PAGE 05

**వార్నింగ్‌తో సరిపెడదాం!**

**చిన్న తప్పులకు శిక్ష మినహాయింపు**

పార్లమెంట్‌లో పబ్లిక్ ట్రస్ట్ బిల్లుకు గ్రీన్ సిగ్నల్

ఐదు కోట్ల పెండింగ్ కేసులకు మోక్షం

చిన్న చిన్న తగదాలకు పోలీస్ స్టేషన్‌లోనే పరిష్కారం



NATION | PAGE 02

**ఆర్మీలో చేరండి!**

**యువతకు భారత సైన్యం పిలుపు**

దరఖాస్తులకు ఈ నెల 10 వరకు చాన్స్

ఆన్‌లైన్‌లోనే నమోదు ప్రక్రియ

ఎలాంటి అక్రమాలకు తావులేదన్న అధికారులు



# కేరళలో గుండాయిజం

3

కంటికి కనిపించని కమ్యూనిజం, మార్క్సిజం

ఉద్యోగాలు లేక వలసలరాష్ట్రంగా కేరళ

సుపరిపాలనకు కాంగ్రెస్‌కే ఓటేయాలన్న భట్టి విక్రమార్క

గత ఎన్నికల ముందు లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. కేరళ రాష్ట్రంలో మార్పు, సంక్షేమం కోసం, సుపరిపాలన, సెక్యులర్ పాలన కోసం ఈనెల 9న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యుడిఎఫ్ (యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్) బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. **- సెంట్రల్ డెస్క్, ఆంధ్రప్రభ**

## కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు

స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులతో దారి మళ్లింపు

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వన్ వే

రేపటి నుంచే అమల్లోకి వస్తుందన్న పోలీసులు

3



కిలోల కొద్దీ బంగారు ఆభరణాలు ధరించి, సోషల్ మీడియాలో గోల్డ్ మెన్‌గా గుర్తింపు పొందిన వారిపై ఆదాయపు పన్ను శాఖ కొరడా ఝుళిపిస్తోంది. తాజాగా గచ్చిబౌలికి చెందిన యాదగిరి చిన్న గౌడ్ అలియాస్ దర్గా చిన్న పహిల్వాన్ నివాసంలో ఐటీ అధికారులు జరిపిన తనిఖీలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. సోషల్ మీడియా ప్రొఫైలింగ్ ఆధారంగా జరిగిన ఈ దాడుల్లో సుమారు ఒక కోటి రూపాయల విలువైన బంగారాన్ని అధికారులు గుర్తించారు. ఈ కేసు కేవలం బంగారం స్వాధీనం చేసుకోవడానికే పరిమితం కాలేదు. ఏప్రిల్ 1, 2025 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025లోని సెక్షన్ 247కింద దేశంలోనే జారీ చేసిన మొదటి వారెంట్ ఇదే కావడం గమనార్హం. కాగా, ఐటీ శాఖ రాడార్‌లో చిక్కుకున్న మూడో గోల్డ్ మెన్ చిన్న పహిల్వాన్. కాగా, అంతకుముందు కొండ విజయ్‌కుమార్ వద్ద లెక్కల్లో లేని బంగారాన్ని సీజ్ చేశారు. సూర్య భాయ్ అనే వ్యక్తి హడావుడి చూసి అధికారులు దాడులు చేయగా, ఆయన ధరించిన ఆభరణాల్లో ఎక్కువ భాగం రోల్డ్ గోల్డ్‌గా తేలింది. టీవీ ఇంటర్వ్యూలు, యూట్యూబ్ వీడియోలు, సోషల్ మీడియా రీల్స్‌ను నిశితంగా పరిశీలిస్తున్న ఐటీ విభాగం.. వ్యక్తుల జీవనశైలికి, వారు చెల్లిస్తున్న పన్నులకు పొంతనలేకపోతే వెంటనే దాడులకు సిద్ధమవుతోంది. **- సెంట్రల్ డెస్క్, ఆంధ్రప్రభ**

స్పెషల్ స్టోరీ




**● ఐటీ రాడార్‌లో గోల్డ్‌మెన్..**

# బంగారు.. బాబులు!

4

## ఇన్‌స్టా, యూట్యూబ్‌లపై ఐటీ నజర్

సోషల్‌మీడియా మోజుతో ఆభరణాలతో షో

వీడియోలు, ఇంటర్వ్యూలను పరిశీలిస్తున్న అధికారులు

వేటాడుతున్న ఆదాయపు పన్ను శాఖ.. బంగారుబాబుల గుండెల్లో ఐటీ రైళ్లు

చోటా పహిల్వాన్ నగలు సీజ్.. 700 గ్రాములకు చూపించని ఆధారాలు

అంతకుముందు కొండా, సూర్యభాయ్‌కి ఝలక్

ఆధారాలు అందజేస్తానన్న కొండా విజయ్‌కుమార్

2



# ఈగిల్.. డౌన్!

## అమెరికాకు ఇరాన్ షాక్

ఒకే రోజు రెండు జెట్స్, హెలికాప్టర్ కూల్చివేత

ఇద్దరు పైలెట్స్ సేఫ్..

మరొకరు గల్లంతు

ఆ పైలెట్ ఆచూకి చెబితే భారీ నజరానా ప్రకటించిన ఇరాన్

ఇరాన్ భూభాగంలో చిక్కుకున్న పైలెట్

రక్షించేందుకు రంగంలోకి దిగిన అమెరికా

5

అధునాతన వైమానిక దళంలో ప్రపంచాన్ని భయ పెడుతున్న అమెరికాకు ఇరాన్ షాక్ ఇచ్చింది.. తమ భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన రెండు జెట్స్, ఒక హెలికాప్టర్‌ను కూల్చివేసింది. అమెరికా, ఇజ్రాయెల్ తమపై వేల సార్లు బాంబులు వర్షం కురిపించినా తమ సైనిక శక్తి బలం ఎంత మాత్రం తగ్గలేదని ఈ కూల్చివేతలతో ఇరాన్ ప్రపంచానికి చాటింది. **- సెంట్రల్ డెస్క్, ఆంధ్రప్రభ**

# డబుల్ ధమాకా

ఐపీఎల్ నేడు రెండు మ్యాచ్‌లు

ఎంఐ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్

ఆర్ఆర్‌తో గుజరాత్ టైటాన్స్ పోరు

అందరి కళ్లు వైభవ్ సూర్యవంశీపైనే

కట్టడి చేసేందుకు పేస్ అస్త్రంతో జీటీ రెడీ

6



ఐపీఎల్ 2026 సీజన్లో శనివారం అభిమానులకు అసలైన మజా అందనుంది. ఇవాళ తొలి డబుల్ హెడర్ సందడి షురూ కానుంది. మధ్యాహ్నం ఢిల్లీ వేదికగా ఒక మ్యాచ్, రాత్రి అహ్మదాబాద్ వేదికగా మరో మ్యాచ్ క్రికెట్ ప్రేమికులను అలరించనున్నాయి. నేడు జరగబోయే మొదటి పోరులో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడనున్నాయి. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా మధ్యాహ్నం 3.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. **-స్పోర్ట్స్ డెస్క్, ఆంధ్రప్రభ**



## వేటాడుతూ.. హింసిస్తూ!

జంతువులపై పాశవిక చర్య

ఆపై ఇన్ స్టాగ్రామ్‌లో పోస్టులు

వేటగాడి ఆటకట్టించిన అటవీశాఖ

నిందితుడి ఇంటిపై మెరుపు దాడి

పరికరాలు, జంతువుల అవశేషాలు లభ్యం

2

చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ.. అడవి జంతువులను వేటాడుతూ.. ఆపై క్రూరంగా వాటిని హింసిస్తున్న ఓ వేటగాడు ఎట్టకేలకు అటవీ శాఖ అధికారులకు చిక్కాడు. **- కరీంనగర్ క్రైమ్, ఆంధ్రప్రభ**

## ప్రియురాలితో కలిసి.. ఓయో గదిలో ఆత్మహత్య

హైదరాబాద్ కేపీహెచ్‌బీలో విషాదం

పెళ్లికి అంగీకరించిన ఇరు కుటుంబాలు

అంతలోనే దారుణ నిర్ణయం

మరణానికి ముందు ఏం జరిగింది

విచారణ చేపట్టిన పోలీసులు

2

## బావిలోకి.. దూసుకెళ్లిన కారు

ఒకే కుటుంబానికి చెందిన 9 మంది మృతి

మహారాష్ట్రలోని నాసిక్‌లో దుర్ఘటన

డ్రైవర్ నిద్రమత్తు.. అదుపుతప్పిన వాహనం

కొనసాగుతున్న సహాయక చర్యలు

5

## జీడిమెట్లలో కొత్త బస్టాండ్

గ్రేటర్ వాసులకు ఊరట

100 ఎకరాల్లో నిర్మాణానికి సన్నాహాలు

సిటీ బస్సు టెర్మినల్,

ఈవీ చార్జింగ్ హబ్ కూడా

అండర్ గ్రౌండ్‌లో విశాలమైన పార్కింగ్

ఆమోదముద్ర వేసిన టీజీ ఎస్ఆర్టీసీ

2


ఆంధ్రప్రభ వాట్సాప్ చానల్

న్యూస్ కోసం.. స్కాన్ చేయండి

వార్తలన్నీ పూర్తిగా ఉచితం

epaper.prabhanews.com

ANDHRA PRABHA

ఆంధ్రప్రభ WEB